ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-2 తేదిః 16.9.2014.

కీలక అంశాలపై చర్చించి, కూలంకషంగా అధ్యయనం చేసే ప్రభుత్వానికి తగు సూచనలు చేసేందుకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మూడు మంత్రి వర్గ ఉప సంఘాలను ఏర్పాటు చేస్తు నిర్ణయం తీసుకున్నారు. పౌర సరఫరాల మంత్రుల కమిటీకి ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్, చెరువుల పునరుద్దరణ కమిటీకి నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, పంట రుణాల మాఫీ కోసం వేసిన కమిటీకి వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి నేతృత్వం వహిస్తారు. పౌర సరఫరాల కమిటీలో ఛైర్మన్‌తో పాటు మొత్తం అయిదుగురు సభ్యులు, నీటి పారుదల కమిటీలో ఛైర్మన్‌తో పాటు అయిదుగురు, పంట రుణ మాఫీ కోసం వేసిన కమిటీలో ఆరుగురు సభ్యులు వుంటారు.

ఇప్పటి వరకు తెల్ల రేషన్ కార్డు లేని పేదలందరికి తెల్ల రేషన్‌కార్డులివ్వాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. దాంతో పాటు ప్రతినెల ఇచ్చే బియ్యాన్ని కూడా 25 నుండి 30 కిలోలకు పెంచాలని, బోగస్ కార్డులను ఏరివేసి అర్హులకు కార్డులు అందివ్వాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ అంశాలపై సంబంధిత వర్గాలతో చర్చించి, సమగ్ర అధ్యయనం చేసి పౌర సరఫరాల వ్యవస్థను మరింత మెరుగుపరచేందుకు అవసరమైన సిఫారసులు ఇవ్వాలని మంత్రి వర్గ ఉప సంఘాన్ని ముఖ్యమంత్రి కోరారు.

తెలంగాణలోని చిన్న నీటి వనరులైన చెరువులన్నింటిని పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. చెరువుల విస్తీర్ణాన్ని పెంచడం, పూడిక తీయడం, చెరువులను పరిశుభ్రంగా వుంచడం తదితర కార్యక్రమాలను ఒ ఉద్యమంలా

నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పారు. క్రిష్ణా, గోదావరి నదీ జలాలను చెరువులకు మళ్లించి తెలంగాణను సస్యశ్యామలం చేయాలని, అందుకోసం గ్రామాలలోని చెరువులను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ అంశాలపై విధి విధానాలను రూపొందించడానికి అవసరమయ్యే సూచనలు చేయాలని మంత్రి వర్గ ఉప సంఘాన్ని ముఖ్యమంత్రి కోరారు.

రైతులకు లక్ష రుపాయల వరకు పంట రుణాలను మాఫీ చేయాలని నిర్ణయించుకున్నందున దీనికి సంబంధించి కూడా విధి విధానాలు తయారు చేయాల్సి వుందని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ విషయంలో మంత్రి వర్గ ఉప సంఘం సంబంధిత వర్గాలతో చర్చించి నివేదిక ఇవ్వాలని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

---

సిపిఆర్ఓ టు సిఎం